# అసౌకర్యాల ఆవాసాలు

- కానరాని రోడ్లు, వీధి దీపాలు
- తాగునీటికీ ఇబ్బందులే..
- అంత్యక్రియలూ కష్టమే..
- దయనీయంగా పోలవరం నిర్వాసితుల పునరావాస కాలనీ



పునరావాస కాలనీలోని బురద రోడ్డు

**ప్రజాశక్తి - ఎటపాక (అల్లూరి జిల్లా)**

ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా పేర్కొంటున్న పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. నిర్వాసిత కాలనీల్లో కనీస సౌకర్యాలు మృగ్యంగా మారడమే దీనికి నిదర్శనం. అల్లూరి జిల్లా విఆర్.పురం మండలం కొథారి గొమ్ము, గొందూరు, శ్రీరామగిరి గ్రామాల నిర్వాసితులకు ఎటపాక మండలం నర్సింగపేట గ్రామంలో పునరావాస కాలనీ నిర్మించారు. అక్కడ రోడ్లు, వీధి దీపాలు కరువయ్యాయి. తాగు నీరు గగనంగా మారింది. ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకూ ఇబ్బందులే ఎదురవుతున్నాయి.

నర్సింగపేట పునరావాస కాలనీలో 253 కుటుంబాలకు ఇంటి నిర్మాణాలు పూర్తి చేశారు. ప్రస్తుతం కొథారి గొమ్ము నుంచి 120 కుటుంబాలకుగాను 12 కుటుంబాలు, గొందూరు నుంచి 54 కుటుంబాలు, శ్రీరామగిరి నుంచి నాలుగు కుటుంబాలు వచ్చి కాలనీలో నివాసముంటున్నాయి. పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో నిర్వాసితులు కాలనీలకు రాలేకపోతున్నారు. ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తయినప్పటికీ కాలనీలో 16 రకాల మౌలిక వసతులను కల్పించలేదు. గ్రామానికి బురద రోడ్డే స్వాగతం పలుకుతోంది. గ్రామంలో ఎక్కడా సిమెంట్ రోడ్లుగానీ, వీధి దీపాలుగానీ లేవు.

పాఠశాల, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఇక్కడి విద్యార్థులు రాంగోపాలపురం గ్రామంలో చదువుకుంటున్నారు. వైద్యం కోసం ఐదు కిలో మీటర్ల దూరంలోని లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సి వస్తోంది. రేషన్, పెన్షన్ కోసం రూ.500 రవాణా ఛార్జీలు పెట్టుకొని 70 కిలో మీటర్లు ప్రయాణించి సొంత గ్రామానికి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కాలనీకి శ్మశానవాటిక స్థలం కేటాయించినప్పటికీ అది ఊరికి దూరంగా ఉంది. వెళ్లడానికి సరైన రహదారి సౌకర్యంలేదు. మృతిచెందిన వారి దహన సంస్కారాలకు తీసుకెళ్తే అది పట్టా భూమి అని అక్కడి స్థానిక రైతులు అభ్యంతరం పెడుతున్నారు. గత్యంతరం లేక కాలనీకి సంబంధించిన రిజర్వ్ స్థలంలో మృతదేహాలను పూడ్చిపెడుతున్నట్టు నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి వారికి వ్యవసాయ కూలి పనులు తప్ప మరో ఉపాధి మార్గం లేకుండా పోయింది. జాబ్ కార్డులు సొంతూరులోనే ఉన్నాయని.. ఇక్కడ ఉపాధి హామీ పనులు చూపడంలేదని నిర్వాసితులు వాపోతున్నారు. 62 ఎకరాలు భూమికి భూమి ఇచ్చినప్పటికీ అది రాళ్లు, రప్పలతో నిండి ఉందని, వ్యవసాయానికి యోగ్యంగా లేదని తెలిపారు. ఆ భూముల్లో డ్రిప్ పద్ధతిలో వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా అభివృద్ధి చేస్తామని గతంలో ఐటిడిఎ పిఒగా పనిచేసిన అభిషిక్త్ కిషోర్ హామీ ఇచ్చినా నేటికీ నెరవేరలేదు. గ్రామంలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయి. పైపులైన్‌కు కనెక్షన్ ఇవ్వలేదు. గృహ అవసరాలకు నీటిని ఉపయోగించుకోవాలంటే కాంట్రాక్టర్లు వేసిన బోరు నుంచి తమ ఇంటి వరకూ పైపులు పరుచుకొని వారు అందించిన సమయంలోనే నీటిని డ్రమ్ములో పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాగునీటి కోసం రోజుకు రూ.20 చొప్పున నెలకు రూ.600 ఖర్చు అవుతోందని నిర్వాసితులు వాపోయారు. తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు సొంతూరులోనే ఉండడంతో తమ అవసరాల కోసం ఇక్కడ పంచాయతీ వారిని గట్టిగా అడగలేకపోతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

### అంత్యక్రియలకు ఇబ్బందిపడుతున్నాం



కాలనీకి రెండు కిలో మీటర్ల దూరంలో శ్మశానవాటికకు స్థలం కేటాయించారు. ఆ స్థలం పట్టా భూమి అంటూ అక్కడ మృతదేహాన్ని పూడ్చడానికి స్థానికులు అడ్డుచెబుతున్నారు. చేసేది లేక కాలనీ సమీపంలోనే అంత్యక్రియలు నిర్వహిస్తున్నాం. మా ఇళ్లు మునుగుతున్నాయని ఇక్కడ కాలనీ కట్టించారు. కానీ, మా పొలాలు మునగడంలేదని వాటికి పరిహారం ఇవ్వలేదు. మేము అక్కడికి వెళ్లి ఎలా వ్యవసాయం చేయాలి.

**వల్ల సుందర్ రెడ్డి, కొథారి గొమ్ము నిర్వాసితుడు**

### పోడు భూములకు భూమికి భూమి ఇవ్వలేదు



మేము ఇక్కడికి వచ్చి నెల రోజులు అవుతోంది. ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. వీధిలైట్లు లేకపోవడంతో చీకట్లో భయంతో తిరగాల్సి వస్తుంది. సాగు చేసుకుంటున్న పోడు భూములకు జగన్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. కానీ, వాటికి భూమికి భూమి వర్తించదని అధికారులు అంటున్నారు. ఒక్కో కుటుంబానికి ఐదు నుంచి పది ఎకరాల వరకూ పోడు భూమి ఉంది. జీడి, మామిడి తోటలు రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్నాయని వాటికి పరిహారం ఇవ్వలేదు. ఇక్కడ భూమి కేటాయించలేదు. తామెలా బతకాలి. అక్కడ వ్యవసాయం చేసేవాళ్ళం. ఇక్కడ కూలి పని చేయాల్సి వస్తోంది.

**కదల కన్నారెడ్డి, గొందూరు నిర్వాసితుడు**

### తాగు నీరు లేదు



తాగు నీరు లేక మినరల్ వాటర్ కొనుక్కుంటున్నాం. రోజుకు రూ.20 ఖర్చవుతోంది. ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించినా వాటి నుంచి నీటి సరఫరా జరగడం లేదు.

**ఆత్మకూరి భాస్కరరావు, శ్రీరామగిరి నిర్వాసితుడు**



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

## 18న 'చలో కరేడు'

- వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి -నెల్లూరు**

నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు కోసం చేపట్టే భూసేకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 18న చలో కరేడు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను రైతు సంఘం ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఆవిష్కరించారు. రైతు సంఘం నాయకులు మూలం రమేష్, చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం బలవంతంగా భూసేకరణకు పాల్పడుతోందని, గ్రామసభ తీర్మానాన్ని పట్టించుకోకుండా భూసేకరణకు పాల్పడడం దారుణమన్నారు. చలో కరేడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, సిపిఐ నాయకులు దామ అంకయ్య షాన్వాజు, రాంబాబు పాల్గొన్నారు.

## అమరావతి ముంపు తప్పేవరిది ?

### బయటకు పోవాలంటే కనీసం వారం రోజులు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో:** అమరావతి రాజధాని ముంపుకు దూరంగా ఉంటుందని, ప్రమాదం లేదని సిఆర్‌డిఏ అధికారులు, పాలకులు చెబుతున్నా ఆచరణలో దానికి భిన్నంగా జరుగుతోంది. మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి బుధవారం అమరావతి పరిధిలోకి కొంతమేర నీరొచ్చి చేరినా గురువారం నాటికి రాజధాని ప్రాంతం చాలావరకూ ముంపునకు గురైంది. సాక్షాత్తూ హైకోర్టు జడ్జీలే వాననీటిలో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నూతనంగా నిర్మిస్తున్న వారి బంగళాలనూ నీరు చుట్టుముట్టింది. సెక్రటేరియట్ కోసం నిర్మిస్తున్న అతిపెద్ద భవనాల పునాదుల్లోనూ నీరు చేరి చెరువును తలపిస్తున్నాయి. రాజధాని ప్రాంతం భౌగోళికంగా ముంపు ప్రాంతంలో ఉందని, పైన కొండల్లో నుండి వచ్చేనీటిని అదుపు చేయడం అంత తేలికైన పనికాదనీ తొలి నుండీ నిపుణులు చెబుతూనే ఉన్నారు. మంగళవారం ఒక్కసారిగా వచ్చిన వర్షంతో లాం దగ్గర కొండవీటివాగు, కొట్టేళ్లవాగు ఉగ్రరూపం దాల్చాయి. వాటికి కాలువ లేకపోవడంతో పొలాల పైబడి పెదపరిమి మీదుగా నీరుకొండ రిజర్వాయర్ వద్దకు చేరుకుంటాయి, అక్కడ నుండి ఛానలైజ్ అయ్యి కృష్ణాయపాలెం దగ్గరకు అక్కడ నుండి పెనుమాక పొలాల్లో నుండి ఉండవల్లి లిఫ్టు వద్దకు చేరుకుంటుంది. ఇటీవల రోడ్ల నిర్మాణాలతో కొండవీటివాగు రూపం కోల్పోయింది. ఎస్ఆర్ఎం యూనివర్శిటీ వద్ద నీటి సహజమార్గాన్ని ధ్వంసం చేశారు. ఇటీవల నిర్మించిన వెస్ట్ బైపాస్ రోడ్డుతో కాలువ ఆనవాళ్లు కోల్పోయింది. అక్కడ తూములు ఏర్పాటు చేయడం ద్వారా నీరు బయటకు వెళ్లేలా చూడాలని రైతులు సూచించినా అధికారులు పట్టించుకోలేదు. దీంతో నీరు గతంలో కంటే ఎక్కువగా నిలిచిపోయింది. ఈ నీరు కొత్తగా మరోమార్గంలో నుండి బయటకు వెళ్లాల్సి ఉంది. బ్లూప్లాన్ పేరుతో సిఆర్‌డిఏ అధికారులు తలాతోక లేకుండా తవ్విన కాలువల్లో నీరు బయటకు వెళ్లడానికి మరింత సమయం పడుతుంది. కాలువల్లో చేరే నీరు ఇంకిపోవడం కూడా తక్కువగానే ఉంది. గతంలో ఉండవల్లి, పెనుమాక, ప్రాంతాల్లో నీరు పెద్దగా నిలిచేది కాదు. రెండు రోజులుగా పెద్దఎత్తున నీరొచ్చి చేరింది. లిఫ్టు ద్వారా ఈ నీటిని తోడటమే పెద్దపనిగా ఉంది. నీరుకొండవద్దకు చేరి నిలిచిపోయిన నీరు ఇంకా ఉండవల్లి వద్దకు చేరలేదు. సిఆర్‌డిఏ అధికారులు కూడా ఆదిశగా ఆలోచన చేయలేదు. ప్రస్తుతం అమరావతిలో నుండి వెడుతున్న పశ్చిమ జాతీయ రహదారి వద్ద నీటిని బయటకు పంపించే మార్గం సరిగా లేకపోవడం, ఉన్న ఒక్క కాలువలో రోడ్డు నిర్మాణాల కోసం వేసిన పైల్ క్యాపులను తనిఖీల సమయంలో కాలువలో వేయడంతో ఎక్కడికక్కడ అడ్డుపడ్డాయి. దీంతో రాజధాని ప్రాంతాన్ని నీరు ముంచెత్తింది. పైనుండి నీరొస్తున్నా దిగువున నీరెళ్లే మార్గం సరిగా లేకపోవడంతో ముంపు తీవ్రత పెరిగింది.

# ఇద్దరు రాష్ట్ర పోలీసులకు రాష్ట్రపతి పురస్కారాలు

- 25 మందికి శౌర్య, సేవా పతకాలు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు చెన్నుపాటి భద్రయ్య (ఎస్‌పి), గోపు రాజీవ్ కుమార్ (డిఎస్‌పి)ను రాష్ట్రపతి విశిష్ట సేవా పోలీస్ పతకాలు వరించాయి. వీరితో పాటు మరో 23 మంది రాష్ట్ర పోలీసు అధికారులకు శౌర్య/సేవా పతకాలు లభించాయి. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పోలీసు, అగ్నిమాపక, హోంగార్డు, సివిల్ డిఫెన్స్, కరెక్షనల్ సర్వీసెస్‌కు చెందిన మొత్తం 1,090 మంది అధికారులకు శౌర్య/సేవా పోలీస్ పతకాలను ప్రకటించింది. ఇందులో మొత్తం 25 మంది రాష్ట్ర అధికారులు ఈ పతకాలను సొంతం చేసుకున్నారు.

దేశవ్యాప్తంగా 226 మందికి శౌర్య పతకాలు (జిఎం), 89 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు (పిఎస్ఎం), 635 మందికి ప్రతిభాపూర్వక సేవా పతకాలు (ఎంఎస్ఎం) ప్రకటించారు. వీరిలో 16 మంది ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న జవాన్లు ఉండటం విశేషం. కాగా ఎపి నుంచి ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం, 20 మంది పోలీసులకు, కరెక్షనల్ సర్వీసెస్ కింద ముగ్గురు అధికారులకు ప్రతిభాపూర్వక సేవా పతకాలు లభించా యి. ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో, నేరాలను నిరోధించడంలో లేదా నేరస్తులను అరెస్టు చేయడానికి విధి నిర్వహణలో ప్రదర్శించిన శౌర్యం, తెగువ ఆధారంగా రాష్ట్రపతి శౌర్య పతకం(పిఎంజి), శౌర్య పతకం(జిఎం) కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. విధి నిర్వహణలో అందించిన విశిష్ట సేవకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం(పిఎస్ఎం), విలువైన సేవకు ప్రతిభాపూర్వక సేవా పతకం(ఎంఎస్ఎం) ఇస్తున్నారు.

**శౌర్య/సేవా పథకాలు పొందిన రాష్ట్ర అధికారులు వీరే..**

1. రవికృష్ణ ఆకే (ఐజి), 2. శ్రీనివాసరావు వల్లూరి (డిఎస్‌పి), 3. వీరవెంకట ప్రతాప్ కుమార్ తోట (డిఎస్‌పి), 4. కోడందశ్రీ రామచంద్రరాజు దెందుకూరి (అసిస్టెంట్ కమాండెంట్), 5. గోవిందరావు మామిడి (ఇన్‌స్పెక్టర్), 6. రామకృష్ణ గండెం (ఇన్‌స్పెక్టర్), 7. శ్రీనివాసరావు బొడ్డు (హెడ్ కానిస్టేబుల్), 8. సీతారాము కరిమకొండ (ఎస్ఐ), 9. చంద్రశేఖర్ పెదిరెడ్డి (ఏఎస్ఐ), 10. నాగ మల్లేశ్వరరావు విశ్వరావు (ఏఎస్ఐ), 11. వెంకటరామశర్మ బుర్రా (ఏఎస్ఐ), 12. ఉస్మాన్ గని ఖాన్ నయేబ్ (ఏఎస్ఐ), 13. గోపాల్ కరువా (ఎస్ఐ), 14. కోటేష్ కోట్టకోట (ఎస్ఐ), 15. నాగేశ్వరరావు డొమ్మేటి (ఏఎస్ఐ), 16. సీతారామంజనేయులు పామర్తి (ఏఎస్ఐ), 17)నాగబాబు కొప్పిశెట్టి (ఏఎస్ఐ), 18) గోపాలకష్ణ గుబ్బాల (హెడ్ కానిస్టేబుల్), 19. సురేష్‌కుమార్ మురుగేశన్ (హెడ్ కానిస్టేబుల్), 20. దానం గడ్డ (హెడ్ కానిస్టేబుల్). 21. వరప్రసాద్ మామిళ్లపల్లి (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్), 22. రవికుమార్ కరణం (చీఫ్ హెడ్ వార్డన్), 23. వీరవెంకట సత్యనారాయణరావు తలపర్తి (హెడ్ వార్డన్)

## స్త్రీశక్తి అమలులో ఫిర్యాదులు ఉండకూడదు

- ఆర్‌టిసి ఎండి ద్వారకా తిరుమలరావు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో:** స్త్రీ శక్తి పథకం అమలులో ఏ విధమైన ఫిర్యాదులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌టిసి ఎండి ద్వారకాతిరుమల రావు అధికారనులను ఆదేశించారు. విజయవాడలోని పిఎన్‌బిఎస్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా ప్రయాణికుల పట్ల సంస్థ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించిన అనంతరం మహిళలకు జీరో టిక్కెట్ల జారీ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాల పరిధిలోని నాయకులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. మహిళా ప్రయాణీకులు ఎ విధమైన అసౌకర్యం కలగకుండా బస్సులు నడపాలని ఆదేశించారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వానికి, ఆర్‌టిసికి పేరు తెచ్చేలా అందరూ శాయశక్తులా కృషి చేయాలని కోరారు.

## కాగ్నిజెంట్‌లో వేతనాల పెంపు

**హైదరాబాద్ :** దిగ్గజ ఐటి సేవల కంపెనీ కాగ్నిజెంట్ తమ ఉద్యోగుల వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించింది. అర్హులైన 80 శాతం సిబ్బందికి దీన్ని వర్తింపజేయనున్నట్లు ఆ కంపెనీ గురువారం వెల్లడించింది. ఈ పెంపు నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. ప్రతిభ ఆధారంగా 2025 ద్వితీయార్థంలో ఉద్యోగులకు జీతాలు పెంచనున్నామని.. అయితే ఎంత మొత్తం పెంపు ఉంటుందనేది మాత్రం పనితీరులో వారికి వచ్చిన రేటింగ్ ఆధారంగా నిర్ణయిస్తామని కంపెనీ ప్రతినిధి వెల్లడించారు.

**VSF PROJECTS LIMITED**

CIN : L05005AP1992PLC014326

Regd Off: Sy No.782 to 1236, Ankulapaturu Village , Chillakuru Mandal, Tirupati District , Andhra Pradesh-524412

**Extract of Audited Financial Results for the year and Quarter Ended 31.03.2025**

(₹ in lakhs)

| S. No. | Particulars | Quarter Ended | | | Year Ended |
|---|---|---|---|---|---|
| | | 30.06.2025 Unaudited | 31.03.2025 Audited | 30.06.2024 Unaudited | 31.03.2025 Audited |
| 1 | Total income | 19.07 | 21.27 | 0.00 | 42.88 |
| 2 | Net Profit (before Tax, Exceptional and/or Extraordinary items) | (1.85) | 5.67 | (15.73) | (26.98) |
| 3 | Net Profit before tax (after Exceptional and/or Extraordinary items) | (1.85) | 5.67 | (15.73) | (26.98) |
| 4 | Exceptional Item | - | - | - | - |
| 5 | Net Profit after tax (after Exceptional and/or Extraordinary items) | (3.83) | 2.58 | (14.77) | (29.41) |
| 6 | Total Comprehensive Income [Comprising Profit after tax and Other Comprehensive Income (after tax)] | (3.83) | 2.58 | (14.77) | (29.41) |
| 7 | Paid up Equity Share Capital ( Rs.10/- Per Equity Share) | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 8 | Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year ended) | - | - | - | 8,236.36 |
| 9 | Earnings Per Share (of Rs.10/- each) (Not Annualised): | | | | |
| | a) Basic | (0.02) | 0.05 | (0.02) | (0.23) |
| | b) Diluted | (0.02) | 0.05 | (0.02) | (0.23) |

The above Financial results as recommended by the Audit Committee were considered and approved by the Board of Directors at their meeting held on 14th August 2025

Note : The above is an extract of the detailed format of Quarterly Financial Results field with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on www.bseindia.com.

By and on behalf of the Board
for VSF Projects Limited

Sd/-
B N Murthy
Director
(DIN: 00073068)

Place: Hyderabad
Date: 14-08-2025

## వైసిపి పిటిషన్లు డిస్మిస్

**ప్రజాశక్తి-అమరావతి**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్‌పిటిసి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ వైసిపి అభ్యర్థులు వేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. కేంద్ర సాయిధ పోలీసు బలగాల భద్రతతో రీపోలింగ్‌కు ఉత్తర్వులు ఇవ్వాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. ఈ వ్యవహారంపై ఎన్నికల పిటిషన్లు దాఖలుకు పిటిషనర్లకు హక్కు ఉందని గుర్తు చేస్తూ జస్టిస్ గన్నమనేని రామకష్ణప్రసాద్ గురువారం తీర్పు చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసిలకు ఈనెల 12న జరిగిన ఉపఎన్నికలో అధికార పార్టీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడినందున రీపోలింగ్ జరిపేలా రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఇసికి) ఉత్తర్వులు ఇవ్వాలంటూ వైసిపి జెడ్‌పిటిసి అభ్యర్థులు తుమ్మల హేమంత్‌రెడ్డి, ఎర్రగ్రంరెడ్డి సుబ్బారెడ్డి వేసిన పిటిషన్ల తరపున సీనియర్ న్యాయవాదులు పి.వీరారెడ్డి, ఎస్.శ్రీరామ్, విఆర్ రెడ్డి కొవ్వూరి వాదించారు. వైసిపి పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలలోకి అనుమతించలేదన్నారు. జమ్మలమడుగు, ఇతర నియోజకవర్గాల వ్యక్తులు వచ్చి దొంగ ఓట్లు వేశారన్నారు. ఎస్ఇసి తరపు న్యాయవాది వివేక్ చంద్రశేఖర్ వాదిస్తూ, ఎన్నికల పోలింగ్ జరిగాక పిటిషన్లు దాఖలుకు వీల్లేదన్నారు. ఎలక్షన్ పిటిషన్లు వేసుకోవాలన్నారు. వ్యాజ్యాలను కొట్టివేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ, ఈ వివాదాన్ని ఎన్నికల పిటిషన్లో తేల్చాలని, హైకోర్టులో కాదని చెప్పారు. రాజకీయ పార్టీల ఫిర్యాదుల ఆధారంగా విచారణకు వీల్లేదన్నారు.

## పెద్దారెడ్డి సొంత ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోండి

### పోలీసులకు హైకోర్టు ఆదేశం

**ప్రజాశక్తి-అమరావతి:** వైసిపికి చెందిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోని తన ఇంటికి వెళ్లకుండా టిడిపి ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి అడ్డుకుంటున్నారనే పిటిషన్‌లో హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 18 నుంచి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు, ఆయన తన ఇంట్లో నివాసం ఉండేందుకు వీలుగా పోలీసులు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఉదయం 10 నుంచి 11 లోపు తాడిపత్రికి వచ్చేందుకు పెద్దారెడ్డికి అనుమతి ఆదేశాలను జారీ చేసింది. అవసరమైతే అదనపు బలగాలను మోహరింప చేయాలని పేర్కొంది. రెచ్చగొట్టే చర్యలకు పెద్దారెడ్డి, ఆయన అనుచరులు పాల్పడకూడదని, కాన్వాయ్‌లో ఐదు వాహనాలకు మించి ఉండకూడదని షరతు విధించింది. జనాల రాకపోకలను పోలీసులు వీడియో రికార్డు చేయాలని పేర్కొంది. పెద్దారెడ్డి ఇంటి వద్ద 50 -60 మంది కంటే ఎక్కువ ఉండరాదని చెప్పింది. తన ఇంటికి వెళ్లి ఉండేందుకు వీలుగా తనకు తగిన భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా పోలీసులు అమలు చేయడం లేదంటూ పెద్దారెడ్డి వేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెల 19కి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పోకో నుంచి ఎం7 ప్లస్ 5జి విడుదల

**న్యూఢిల్లీ :** పోకో కంపెనీ తన ఎం7 ప్లస్5జి స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ బడ్జెట్ ఫోన్ 7000 ఎంఎహెచ్ బ్యాటరీ, స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జనరల్ 3 చిప్‌సెట్, 6.9-అంగుళాల ఎఫ్‌హెచ్‌డి 144 హెర్ట్జ్ డిస్‌ప్లే, 50ఎంపి కెమెరా ఫీచర్లను కలిగి ఉంది. 6జిబి ర్యామ్, 128జిబి వేరియంట్ ధరను రూ.12,999, 8జిబి, 256జిబి వేరియంట్ ధరను రూ.13,999గా నిర్ణయించింది. ఇవి ఆగస్టు 19 నుండి ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంటాయని పోకో ఇండియా చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సందీప్ సింగ్ అరోరా తెలిపారు.

**DBS**

**వేలం నోటీసు**

మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొన్న గోల్డ్ ఓడి కస్టమర్లకు మేము పదే పదే గుర్తు చేసిన తర్వాత కూడా వారు బకాయి ఉన్న వడ్డీ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యారని తెలియజేయడమైనది. రసీదు చెల్లించాల్సిన రిజిస్టర్డ్ లేఖలు ఇప్పటికే బ్యాంకులో వారి నమోదిత చిరునామాకు పంపబడ్డాయి.

పూర్తి రుణ మొత్తాన్ని ఈ **తేది 22.08.2025న** లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను **22.08.2025న ఉ. 11.00** గం.కు లేదా బ్యాంకుకు అనుకూలమైన ఏదైనా ఇతర తేదిన వేలం ద్వారా విక్రయిస్తారు, తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంకు పూర్తి సంతృప్తి చెంది బ్యాంకు ప్రాంగణంలో లేదా ఇ-వేలం ప్లాట్‌ఫామ్ https://egold.auctiontiger.net లో బహిరంగ వేలం అమ్మకం ద్వారా విక్రయం జరుగుతుంది.

| రిఫ్.నం. | కస్టమర్ పేరు | శాఖ పేరు | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|
| 65434195 | ఎ జస్టినేరాజ్ | అన్నమయ్య సర్కిల్, తిరుపతి | 72.50 | 67.60 |
| 20637268 | గొంగాడి దినేష్ | కడప | 10.90 | 10.00 |
| 20639997 | గొంగల్ రెడ్డి ఉత్తంరెడ్డి | కడప | 161.30 | 140.00 |
| 20630007 | గొంగల్ రెడ్డి ఉత్తం రెడ్డి | కడప | 190.10 | 154.00 |
| 54730305 | సయ్యద్ ఫక్రుద్దీన్ | ప్రొద్దుటూరు | 78.50 | 52.00 |
| 54733350 | తెల్లపూరి కృష్ణవేణి | ప్రొద్దుటూరు | 17.50 | 14.00 |

తేది : 12.08.2025
ప్రదేశం : చెన్నై

అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్, డిబిఎస్ బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద ఉన్న అనుబంధ సంస్థ.

**IN THE COURT OF THE 2nd ADDL SENIOR CIVIL JUDGE BENGALURU RURAL DISTRICT AT BENGALURU**

**O.S No. 308/2024**

**BETWEEN: Smt. Radhamma... PLAINTIFF**
**AND: Smt. Akkayamma & Others... DEFENDANTS**

**SUMMONS To 8th DEFENDANT UNDER ORDER V RULE 20 OF C.P.C**

**DEFENDANT No.8: Sri Gujjala Nagasudharshana Reddy,** S/o Gujjala Suryanarayana Reddy, aged about 43 Years, No. 3-21, Sydapuram Village, Thondur Mandal, YSR District, Thondur, Andhra Pradesh - 516 421

Whereas the Plaintiff above-named has filed the above Suit inter alia seeking for partition and separate possession of her 1/8th share in respect of the Suit schedule immovable properties.

You are hereby summoned to appear before the Hon'ble Court on the next date of hearing i.e. **27-09-2025** at 11:00 A.M, either in person or through pleader failing which the matter will be heard and decided in accordance with law by the Hon'ble Court by placing you ex-parte.

**SCHEDULE 'A'**

**ITEM No.1:** All that piece and parcel of agricultural land bearing Survey No.24/2 measuring 1 Acre 6 Guntas situated at Kodigehalli Village, Krishnarajapuram Hobli, Bengaluru East Taluk, and bounded on the: **East by:** Late Thippa Reddy's Property, **West by:** Late Ramaiah Late Narayana Reddy & Late Thippa Reddy's Property, **North by:** Road, **South by:** remaining portion of land in Sy. No.24/2.

**ITEM No.2:** All that piece and parcel of agricultural land bearing Survey No.27/1 measuring 32.5 Guntas situated at Kodigehalli Village, Krishnarajapuram Hobli, Bengaluru East Taluk, and bounded on the: **East by:** Road, **West by:** Late Thippa Reddy's Property, **North by:** Munivenkatappa's Property, **South by:** Late Muniswamappa's Property.

**Item No.3:** All that piece and parcel of land bearing Survey No.27/3 measuring 7.5 Guntas including 0.5 Guntas Kharab situated at Kodigehalli Village, Krishnarajapuram Hobli, Bengaluru East Taluk, and bounded on the: **East by:** Late Narayana Reddy's Property, **West by:** Late Mariyappa's Property, **North by:** Late Thippa Reddy Property, **South by:** Annaiah Reddy's Property.

**Item No.4:** All that piece and parcel of agricultural land bearing Survey No.24/2 measuring 0.8 Guntas situated at Kodigehalli Village, Krishnarajapuram Hobli, Bengaluru East Taluk, and bounded on the: **East by:** Late Thippa Reddy's Property, **West by:** Late Mariyappa's Property, **North by:** Manjunatha's Property, **South by:** Annaiah Reddy's Property.

**SCHEDULE 'B'**

All the piece and parcel of house property bearing Gramathana Khatha No.32, Situated at Kodigehalli Village, Krishnarajapuram Hobli, Bengaluru East Taluk measuring East to West 27 feet and North to South 26 feet and bounded on the: **East by:** Roda, **West by:** Gopalaswamy Inmathi Property, **North by**: Road, **South by:** Remaining portion same Property.

Given under my hand & seal of this court on 14-08-2025.

By order of the Court, Chief Ministerial Officer, Senior Civil Judge Court, Bengaluru Rural Dist Bengaluru.

Advocate for Plaintiff: **A.M VIJAY.**
No. 225, 5th Cross, Near Bank of Baroda, Domlur Layout, Bengaluru-71.

## తగ్గిన అమరరాజా లాభాలు

**ప్రజాశక్తి - హైదరాబాద్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ నికర లాభాలు రూ.194 కోట్లకు తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.244 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.3,131 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ1లో రూ.3,349 కోట్లకు పెరిగింది.

**BGR ENERGY SYSTEMS LIMITED**

Reg.Off: A-5 Pannamgadu Industrial Estate, Ramapuram Post, Nellore District, Andhra Pradesh 524401
Corp.Off: 443, Anna Salai, Teynampet, Chennai 600018 Ph: +91 44 24301000, Fax: +91 44 24364656
Corporate Identity Number: L40106AP1985PLC005318 Email: compliance@bgrenergy.com website: www.bgrcorp.com

**30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయని స్టాండలోన్ అండ్ కన్సోలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక**

(రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరాలు | స్టాండలోన్ | | | | కన్సోలిడేటెడ్ | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన వార్షికం | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన వార్షికం |
| | | 30.06.2025 (ఆడిట్ చేయనివి) | 31.03.2025 (ఆడిట్ చేసినవి) | 30.06.2024 (ఆడిట్ చేయనివి) | 31.03.2025 (ఆడిట్ చేసినవి) | 30.06.2025 (ఆడిట్ చేయనివి) | 31.03.2025 (ఆడిట్ చేసినవి) | 30.06.2024 (ఆడిట్ చేయనివి) | 31.03.2025 (ఆడిట్ చేసినవి) |
| 1. | ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | 8861 | 12878 | 17382 | 45119 | 8861 | 13007 | 17382 | 45248 |
| 2. | కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశములకు ముందు) | (26302) | (32842) | (11764) | (97641) | (26603) | (33236) | (11168) | (96846) |
| 3. | పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత) | (26302) | (32842) | (11764) | (98105) | (26603) | (33236) | (11168) | (97310) |
| 4. | పన్ను తరువాత కాల వ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ అంశముల తరువాత) | (26302) | (32842) | (11764) | (98105) | (26603) | (33236) | (11168) | (97310) |
| 5. | కాలవ్యవధి కొరకు (సమీకృత లాభం/(నష్టం) కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (26275) | (35214) | (11736) | (97761) | (26576) | (32908) | (11140) | (96966) |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/-, పూర్తిగా చెల్లించబడింది) | 7216 | 7216 | 7216 | 7216 | 7216 | 7216 | 7216 | 7216 |
| 7. | ప్రతీ షేరుకు ఆదాయాలు (ఒక్కొక్కటి రూ.10/-) | | | | | | | | |
| | 1. బేసిక్ : రూ. | (36.45) | (45.51) | (16.30) | (135.95) | (36.74) | (45.77) | (15.72) | (134.75) |
| | 2. డైల్యూటెడ్ : రూ. | (36.45) | (45.51) | (16.30) | (135.95) | (36.74) | (45.77) | (15.72) | (134.75) |

గమనిక:
1. పై ఫలితాలు ఆడిట్ కమిటీచేత సమీక్షించబడినవి మరియు 14 అగస్టు, 2025న నిర్వహించబడిన సదరు సమావేశాల వద్ద బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా సిఫారసు చేయబడినది.
2. సెబి (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) రెగ్యూలేషన్స్, 2015, యొక్క రెగ్యూలేషన్ 33 క్రింద పైన పేర్కొన్న స్టాక్ ఎక్చేంజ్‌లతో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మేట్ ఉంది. ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్‌లు www.nseindia.com మరియు www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.bgrcorp.com వద్ద అందుబాటులో ఉంటుంది.

To view the results Scan QR

బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ తరపున

అర్జున్ గోవింద్ రఘుపతి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం : చెన్నై
తేది : 14 అగస్టు, 2025